బావిలో దూకి తల్లికూతురు ఆత్మహత్య

పరిగి, నవంబర్ 12 : పరిగి మండలం ఖుదావంద్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. పదేళ్ల కూతురితో కలిసి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే ..ఖుదావంద్‌పూర్ గ్రామానికి చెందిన లలితకు చౌడాపూర్‌కు చెందిన ఏసయ్యతో వివాహం జరిగింది. కొన్నేళ్ల తర్వాత భర్త చనిపోవడంతో ఆమె వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కూతురిని చదివిస్తున్నది. రెండు రోజుల క్రితమే ఆమె ఖుదావంద్‌పూర్‌కు వచ్చినట్లు సమాచారం. కూతురు భవానితో కలిసి లలిత గ్రామ సమీపంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కూతురును తనకు కట్టుకొని బావిలో దూకినట్లుగా తెలిసింది. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలావుండగా పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

తాండూరు రూరల్, నవంబరు 12 : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తండ్రి దివంగత మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా ఆమె సోదరుడు నర్సింహారెడ్డి మంగళవారం మండలంలోని కోటబా సుపల్లి గ్రామంలోని తండ్రి సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట రాంరెడ్డి, రాజ శేఖర్‌రెడ్డి, పోలీసు వెంకటయ్య, వీవీ రెడ్డి, పీఆర్టీయూ నాయకులు నాగప్ప , నర్సిరెడ్డి, కిష్టప్ప తదితరులు ఉన్నారు.

డస్ట్ ఓవర్ లోడ్ టిప్పర్లు, లారీలను నిషేధించండి

పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న ఆటోయూనియన్ సభ్యులు

పెద్దేముల్, నవంబర్ 12 : రేగొండి గ్రామ శివారులోని కంకర క్రషర్ మిషన్ నుంచి డస్ట్‌ను ఓవర్‌లోడ్‌తో రవాణా చేస్తున్న టిప్పర్లను, లారీలను నిషేధించాలని మంబాపూర్ గ్రామ ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓవర్ లోడ్ తో టిప్పర్లు, టారస్ లారీలు డస్ట్‌ను రవాణా చేయడంతో విపరీతమైన దుమ్ము, ధూళి పడ డంతో ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారన్నారు. అంతేకాకుండా ఆ డస్ట్ రోడ్లపై పడడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు మంబాపూర్,ఇతర గ్రామాల ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, నవంబర్ 12 : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తునదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేరుగా ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. దళారులతో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బీఎస్ ఆంజనేయులు, నాయకులు బాల్‌రెడ్డి, అంజిలయ్యగౌడ్, జలీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో అధ్యాపకుల కొరత తీర్చాలి

విలేకరులతో మాట్లాడుతున్న జీబీఎస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్

కులకచర్ల, నవంబర్ 12: కేజీబీవీ పాఠశాలల్లో అధ్యాపకుల కొరతను తీర్చాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులను నియమించాలన్నారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని అన్నారు. అధ్యాపకులను వెంటనే నియమించకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబర్ సింగ్‌నాయక్, పరిగి మండల అధ్యక్షుడు అనిల్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం సభ్యులు గోపాల్‌నాయక్, రాజునాయక్, తేజ పాల్గొన్నారు.

స్నేహితుడికి సాయం..

కులకచర్ల, నవంబర్ 12 : బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన ఫీల్డ్‌అసిస్టెంట్‌కు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇంట్లో ఉన్న వస్తువులు, నగదు, దుస్తులు కాలిపోయాయి. మిత్రుడు కులకచర్ల గ్రామానికి చెందిన వీసీ ప్రకాశ్ మంగళవారం బియ్యం, బట్టలు, వంట సామగ్రి బాధితుడికి అందజేశాడు.

రెండోరోజూ ఉద్యోగుల నిరసన

పరిగి, నవంబర్ 12: దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని ఖండిస్తూ మంగళవారం పరిగిలో ఉద్యోగులు నిరసన తెలిపారు. పరిగిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఆనంద్‌రావు, ఉద్యోగులు, మున్సిపల్ కార్యాలయం ఎదుట కమి షనర్ వెంకటయ్య, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలి పారు. ఈ సంఘటనకు సంబంధించి దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు అధికారులు పనిచేస్తుంటారని, ప్రజలు తమ నిరసనను వివిధ రూపాలలో తెలిపే అవకాశం ఉన్నా దాడికి పాల్పడడం సరికాదన్నారు.

బంట్వారం/ కోట్‌పల్లి : ఎంపీడీవో డానియల్ ఆధ్వర్యంలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామన్నారు. రాజ కీయాలు నాయకులు చేసుకోవాలి తప్పా, అధికారులను రాజకీ యా ల్లోకి లాగి, దాడులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

పెద్దేముల్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. విధులను పూర్తిస్థాయిలో బహి ష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులపై జరిగిన దాడి చేసినవారిపై కఠిన చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పూడూరు: ప్రభుత్వం ఆదేశాల మేరకు విధులు నిర్వహించే అధికా రులపై దాడులు చేయడం సరైనది కాదని మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరంజిల్లా కార్యదర్శి మురళీ కృష్ణగౌడ్, మాణిక్యం పేర్కొన్నారు. పూడూరు మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యద ర్శులు మండల సంఘం సభ్యులు తదితరలు ఉన్నారు.

కోట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కులకచర్ల, నవంబర్ 12 : చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలను మంగళవారం నాయకులు అందజేశారు. రూ 500లకే గ్యాస్ సిలీండర్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, గ్రామస్తులు శేఖర్, గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, రామ్మోహన్ శర్మ, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

15న బాల సాహితీవేత్తలకు బహుమతులు

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 12 : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని 15న శుక్రవారం సారస్వత పరిషత్తు ప్రాంగణంలో గల ఆడిటోరియంలో కోడూరి శాం తమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలనుండి విద్యార్థులు కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం అంశాలలో రచనలు పంపించిన వారికి నగదు బహుమతులు, ప్రత్యేక ప్రశంస జ్ఞాపికలతో సత్కరిస్తామన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరుగనున్న ఈ కార్యక్రమంలో శాంతా-వసంతాట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కె.ఐ. వరప్రసాదరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారితో పాటు పలువురు బాల సాహితీవేత్తలు పాల్గొంటారని వెల్లడించారు. 6వ తరగతి నుండి10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతికోత్సవంలో పాల్గొని ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వేదికపై నిర్వహించనున్న పాటలు పోటీలు, వక్తృత్వం, పుస్తక సమీక్షా రచన, ఏకపాత్రాభినయం, వ్యాసరచన అంశాలలో ప్రతిభాపాటవాలను చాటుకుని బహుమతులను అందజేస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చునని చెన్నయ్య పేర్కొన్నారు.

14 నుంచి గంథాలయ వారోత్సవాలు

బడంగ్‌పేట, నవంబర్ 12 : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14న మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 20న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలపై అవగాహన కార్యక్రమాల్లో జిల్లా మేధావులు, విద్యా వంతులు పాల్గొనాలని కోరారు.

భర్త ఆచూకీ కనుగొనాలని ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న పౌరాణి, కుటుంబసభ్యులు

నవాబుపేట, నవంబర్12: తన భర్త ఆచూకీ కనుగోనాలని ఓ వివాహిత పోలీసులను ఆశ్రయించింది. మండల పరిధిలోని మీనపల్లి కలాన్ గ్రామానికి చెందిన పౌరాణి, తన భర్త ప్రవీణ్‌గౌడ్ సెప్టెంబర్ 27 న ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపింది. తాము ఇద్దరం నాలుగు సంవత్సరాల నుంచి ప్రేమించుకుని మండలంలోని యెల్లకొండ ఆలయ ఆవరణలో ఈ ఏడాది ఏప్రిల్ 8న వివాహం చేసుకున్నట్లు తెలిపింది. కొన్ని రోజులు శంకర్‌పల్లిలో ఓ కిరాయి రూమ్ తీసుకుని జీవనం సాగిస్తుండగా చిన్న చిన్న గొడవలు తలెత్తాయని, స్థానిక శంకర్‌పల్లి టౌన్ ఎస్ఐ వద్దకు వెళ్లగా కౌన్సెలింగ్ ఇచ్చి తన భర్తకు సర్ది చెప్పినట్లు పౌరాణి పేర్కొంది. కాగా ప్రవీణ్ తన అక్కలు, బావలు చెప్పినట్లు విని ఇంటి నుంచి వెళ్లిపోయాడు అని తెలిపింది. ప్రవీణ్ తల్లి, ప్రవీణ్ అక్కలు, బావలు తన భర్తను దాచి పెట్టారని అనుమానం ఉం దని, ఎక్కడ ఉన్నా అతడి ఆచూకీ కనుగోనాలని పోలీసులను కోరింది. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో పౌరాణి వెంట ఆమె కుటుంబసభ్యులు వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.

చైన్ స్నాచర్ల విషయంలో

అప్రమత్తంగా ఉండండి

బడంగ్‌పేట, నవంబర్12 : చైన్ స్నాచర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మీర్‌పేట సీఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మీర్‌పేట పీఎస్ పరిధిలోని కాలనీల్లో అనుమానాస్పదంగా కొత్తవ్యక్తులు కన్పిస్తే డయల్ 100కు, పోలీసుగాని సమాచారమివ్వాలని సూచించారు. ముగ్గులు వేసేటప్పుడు కొత్త వ్యక్తులు అడ్రస్ అడిగితే చెప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయాలకు వెళ్లేటపుడు ఆభరణాలు తక్కువగా ధరించాలని, మెడపై బంగారం కన్పించకుండా కొంగు, చున్ని కప్పుకోవాలని, సామూహికంగా వెళ్లాలన్నారు. స్కూల్ నుంచి పిల్లలను తీసుకువచ్చేటపుడు వెనుక ముందు గమనించుకుంటూ పోవాలన్నా రు. షాపుల దగ్గర వస్తువులు తీసుకునే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, షాపులో మహిళలున్నట్లయితే బయటకు వచ్చి వస్తువులు ఇవ్వకూడదన్నారు.

ప్రేమ పేరుతో గర్భవతిని చేసి.. ఫ్రెండ్స్‌గా ఉందామన్నాడు..

- యువతి ఫిర్యాదుతో కేసు నమోదు

బంజారాహిల్స్, నవంబర్ 12: ప్రేమిస్తున్నానని నమ్మించి.. యువతిని లోబర్చుకుని మోసం చేసిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఓ ప్రైవేటు కళాశాలలో నర్సింగ్ చదువుతున్న యువతి(19)కి ఆరునెలల కిందట శ్రీధర్ అనే యువకుడు కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమయ్యాడు. యువతి ఫోన్ నంబర్, ఇన్‌స్టా అకౌంట్ తీసుకున్న శ్రీధర్.. ఆమెతో తరచూ మాట్లాడుతూ ముగ్గులోకి దించాడు. కొన్నాళ్ల తర్వాత ప్రేమిస్తున్నానని నమ్మించడంతో పాటు త్వరలోనే పెళ్లి చేసుకుందామని చెప్పాడు. యువతి అతడి మాటలు నమ్మింది. యూసుఫ్‌గూడ ఎల్ ఎన్‌నగర్‌లోని తన గదికి తీసుకువెళ్లిన శ్రీధర్.. ఆమెను లోబర్చుకున్నాడు. షికార్ల కోసం సుమారు రూ. 3 లక్షల వరకు ఖర్చు చేయించాడు. ఇటీవల ఆమె గర్భం దాల్చిన విషయం తెలుసుకున్న శ్రీధర్ అబార్షన్ చేసుకోవాలని యువతికి సలహా ఇచ్చాడు. పెండ్లి చేసుకునేందుకు ఇంకా టైమ్ ఉన్నదని, ఇద్దరం సెటిల్ అవ్వాలని చెప్పి ట్యాబ్లెట్స్ తెచ్చి ఇచ్చి అబార్షన్ చేయించాడు. అప్పటి నుంచి ఆమెతో దూరంగా ఉండటంతో పాటు ఫ్రెండ్స్‌గా ఉందామంటూ చెప్పడం ప్రారంభించాడు. ఇదేంటని గట్టిగా నిలదీస్తే కులం పేరుతో దూషించడం ప్రారంభించాడు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధిత యువతి.. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 69 సెక్షన్‌తో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

సైబర్ క్రిమినల్స్ కొట్టేసిన సొత్తు వెనక్కి

సిటీబ్యూరో, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ బాధితుడిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ. 2,91,726 కొట్టేశారు. వివరాలిలా ఉన్నాయి.. నగరానికి చెందిన బాధితుడికి సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్‌ను వాట్సాప్ నంబర్‌కు పంపించారు. బాధితుడు ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే ఒక సాఫ్ట్‌వేర్ సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయ్యింది. దీంతో బాధితుడికి సంబంధించిన హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు నుంచి రూ. 2,91,726ను సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. దీనిపై బాధితుడు పోలీసులను ఆశ్రయించగా.. ఎన్‌సీఆర్ టీమ్ సహకారంతో హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు, సెల్‌ఫోన్‌లో ఏపీకే ఫైల్ ద్వారా ఇన్‌స్టాల్ చేసిన వైరస్‌తో కూడిన సాఫ్ట్‌వేర్‌ను గుర్తించి తొలిగించారు. బాధితుడి క్రెడిట్ కార్డును ఉపయోగించి అమేజాన్ నుంచి మూడు వస్తువులు వేర్వేరుగా కొన్నట్లు గుర్తించి.. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా వెంటనే ఆ డబ్బును ఎక్కడికక్కడే ఆయా ఖాతాల్లో ఫ్రీజ్ చేయించారు. ఆ డబ్బును తిరిగి బాధితుడి ఖాతాలోకి రప్పించినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత తెలిపారు.

స్పా ముసుగులో వ్యభిచారం

బంజారాహిల్స్, నవంబర్ 12: స్పా ముసుగులో కొనసాగుతున్న వ్యభిచార గృహంపై బంజారాహిల్స్ పోలీసులు దాడి చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని నార్త్‌సైడ్ అపార్ట్‌మెంట్‌లో గత కొన్ని రోజులుగా మౌంటెన్ బ్యూటీ స్పా పేరుతో మసాజ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బంజారాహిల్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ కస్టమర్, ఐదుగురు సెక్స్ వర్కర్లు పట్టు బడ్డారు. సబ్ ఆర్గనైజర్ పర్వీన్ బేగంను, కస్టమర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు ఐదుగురు సెక్స్‌వర్కర్లను అదుపులోకి తీసుకుని రెస్క్యూహోమ్‌కు తరలించారు. కాగా ప్రధాన నిర్వాహకులు ప్రశాంత్ పుట్టల్వార్, రవికుమార్ పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ స్పైసీ కిచెన్‌పై మరో కేసు

బంజారాహిల్స్, నవంబర్ 12: మూడు రోజుల కిందట జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ స్పైసీ కిచెన్‌లో సంభవించిన పేలుడు కారణంగా భవవం దెబ్బ తిన్నదంటూ ఓ బిల్డర్ ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్ రోడ్ నం. 1లోని తెలంగాణ స్పైసీ కిచెన్‌లో గ్యాస్ లీకేజీ వల్ల భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడు ధాటికి కిచెన్ కుప్పకూలడంతో పాటు శిథిలాలు దూసుకువచ్చి కింద ఉన్న దుర్గాభవానీనగర్ బస్తీపై పడటంతో గుడిసెలు కూడా ధ్వంసమైన విషయం తెలిసిందే. ఇప్పటికే బాధితుల ఫిర్యాదుతో రెస్టారెంట్ నిర్వాహకులపై కేసు నమోదైంది. కాగా, పేలుడు కారణంగా తెలంగాణ స్పైసీ కిచెన్‌ను ఆనుకొని నిర్మాణంలో దీపక్‌రెడ్డికి చెందిన భవనంలో పగుళ్లు ఏర్పడ్డట్లు తాజాగా గుర్తించారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 12 : ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అగర్‌మియగూడలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశానికి వస్తుండగా వృద్ధులను చూసి వారితో కాసేపు ముచ్చటించారు. వారి వద్దకు వెళ్లి అవ్వ, తాత, పెద్దమ్మ అంటూ.. వరసలు పెట్టి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హామీలు అమలు అయ్యాయా, పింఛన్లు వస్తున్నాయా అని అడిగారు. కేసీఆర్ ఇచ్చిన రూ, 2 వేలు తప్ప, సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తానన్న పింఛన్ రావడం లేదని వాపోయారు.

అన్ని వర్గాల వారిని మోసం చేశారు..

రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల వారిని మోసం చేసి అధికారంలోకి వచ్చిచ్చాడని, మహిళలకు రూ, 2500, విద్యార్థులకు మోపెడ్, రైతులకు రుణ మాఫీ, రైతు బంధు ఇవ్వడంలో విఫలమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎలుక మేఘనాథ్ రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, సరికొండ వెంకటేశ్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ, నవీన్, గయ్యని సామ య్య, లిక్కి జంగారెడ్డి, దేవేందర్, నారాయణ, గణేశ్, కొండల్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాదిరెడ్డి, శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, యాదగిరి, దావుద్ పాల్గొన్నారు.

అగర్‌మియగూడలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నేడు వాహనాల వేలం

ఉప్పల్ / ఘట్‌కేసర్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన మూడు బైక్‌లను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు ఉప్పల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.ఓంకార్ తెలిపారు. బుధవారం 11గంటలకు వేలంలో పాల్గొనవచ్చని చెప్పారు. వివరాలకు 871265 8738 లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★75 సం॥ల లేడీ వృద్ధురాలిని ఇంటి దగ్గర 24 గం॥ ఉండి చూసుకొనుటకు ఒంటరి మహిళ కావలెను. Cont: 9603561792.
NT-336750
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పౌష్టికాహారం తీసుకోవాలి

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఫార్మసీ కళాశాల విద్యార్థులు

కందుకూరు, నవంబర్ 12 : ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, పౌష్టికాహారం తీసుకోవాలని తిమ్మాపూరు మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి కోరారు. వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే నేపథ్యంలో గురునానక్ ఇన్‌స్టిట్యూట్, ఫార్మసీ కళాశాల బృందం మంగళవారం తిమ్మాపూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఇమ్యూనిటీ పెంపొందించే ఆహారం తీసుకోవాలని, డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకొని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో - ఆర్డినేటర్ ప్రొ. వట్నాల ప్రణయ చెన్నయ్యగౌడ్, హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సరికొండ వెంకటేశ్‌గౌడ్, పున్న జ్ఞానేశ్వర్, మందయాదగిరి, దప్పు సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గోపాలకృష్ణకు..

పురస్కారం

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 12 : పద్మభూషన్ ఎ.ఆర్. కృష్ణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాము లు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో 13న బుధవారం సాయంత్రం 6గంటలకు ఎ.ఆర్. కృష్ణ జయంతి సందర్భంగా ఎ. ఆర్. కృష్ణ-దుగ్గిరాల పురస్కారాన్ని నటులు గుమ్మడి గోపాలకృష్ణకు ప్రదానం చేయనున్నట్లు సమన్వయకర్త వి.సతీశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ టి.డి. జనార్దన్ అధ్యక్షతన జరగనున్న ఈ సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి, డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆచార్య డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, సాహితీవేత్త బిక్కికృష్ణ పాల్గొంటారని వెల్లడించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962